రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# తొలి విడతగా రంగారెడ్డికి లక్షన్నర చీరెలు

### పారదర్శకంగా పంపిణీకి ఏర్పాట్లు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబరు 21 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో డ్వాకా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చీరలను పంపిణీ చేయడానికి జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చకచక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా పరిధిలోని 19వేల353 మహిళా సంఘాలు ఉండగా అందులో 2లక్షల91వేల మంది సభ్యులున్నారు. వీరందరికి కూడా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడానికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఇందిరమ్మ జయంతి సందర్భంగా చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిన విషయం పాఠకులకు విదితమే. జిల్లా వ్యాప్తంగా 18 సంవత్సరాలు వయస్సు గల యువతులతో పాటు మహిళలకు కూడా ఈ చీరలను పంపిణీ చేస్తున్నారు. ఈ నెల 19 నుంచి వచ్చే డిసెంబర్ 9వ తేది వరకు ఈ చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని, ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో, అనంతరం పట్టణ ప్రాంతాల్లో ఈ చీరల పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతాయి. రంగారెడ్డి జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా 2లక్షల791 మంది లబ్ధిపొందదానికి అవకాశముంది. ఇది ఎస్.హెచ్.జీ, డీ.ఆర్.డీ.ఏ ద్వారా చీరల పంపిణీ జిల్లాలోని ఆయా నియోజకవర్గాలు, మండలాలు, మున్సిపాలిటీల్లో కొనసాగుతుంది.



ఇందిరమ్మ చీరెలను పంపిణీకి సిద్ధం చేస్తున్న సిబ్బంది

# హైడ్రామా.. ఇంకెంతకాలం?



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎలిమినేడు గ్రామంలో మహిళల సమస్యల గురించి ఆరా తీస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవిత

## రంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యేలే చెరువులు కబ్జా చేస్తున్నారు

**హైడ్రా అధికారులు నిద్రపోతున్నారా?**
**పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా?**
**ఆ వివరాలన్నీ హైడ్రాకు ఇస్తాం**
**ఏం చర్యలు తీసుకుంటారో చూస్తాం**

**ట్రిపులార్ భూసేకరణపై రీ సర్వే చేయాల్సిందే**
**బిఆర్ఎస్, కాంగ్రెస్ భూములను కాపాడటానికే**
**నాలుగు సార్లు ఆలైన్‌మెంట్ మార్చారు**
**పేద, చిన్న రైతుల భూమలు పోతున్నాయ్..**
**వారందరితో త్వరలో గడ్కరీని కలుస్తా**
**రంగారెడ్డి జిల్లా పర్యటనలో కవిత విమర్శనాస్త్రాలు**

**రంగారెడ్డి అర్బన్, నవంబరు 21, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యేలే చెరువులు ఆక్రమిస్తుంటే హైడ్రా నిద్రపోతోందా అని ప్రశ్నించారు. పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమైతే ఎలా అని నిలదీశారు. కబ్జాల వివరాలన్నీ హైడ్రాకు ఇస్తాం.. ఏమి చర్యలు తీసుకుంటారో చూస్తాం అని వ్యాఖ్యానించారు. శుక్రవారం జనంబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మహేశ్వరం, ఇబ్రహీపట్నం, ఎల్‌బి నగర్ నియోజకవర్గాలలో పర్యటించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే.. రంగారెడ్డి జిల్లాలో ఎక్కడ చెరువు చూసిన ఎమ్మెల్యే గాంధీ కబ్జా పెట్టారని ప్రజలు చెబుతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన తర్వాత కబ్జా చేసిన సరే ఊరుకుంటున్నారు. మరి హైడ్రా అధికారులు నిద్రపోతున్నారా? మహేశ్వరంలో రావిర్యాల చెరవు సహా పలు చెరువులు కబ్జా అవుతున్నాయి. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఏం చేస్తున్నారు. ఎందుకు స్పందించటం లేదు. గాజుల రామారంలో 14 ఎకరాలు కబ్జా చేసి కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నారు. అదే స్థలంలో 60 వడ్డెర కుటుంబాలను మాత్రం వెళ్లగొట్టారు. పెద్దవాళ్లను కాపాడి పేదవాళ్లను ఇబ్బంది పెట్టటమేనా హైడ్రా పనా?. కబ్జాలకు సంబంధించిన అన్ని వివరాలు హైడ్రాకు ఇస్తాం. ఎలా పనిచేస్తారో మేము చూస్తాం. రాజేంద్రనగర్‌లో అదే పరిస్థితి. ఇక్కడ కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ చేరారు. దాంతో వాషింగ్ ఫౌండర్ నిర్మా అన్నట్లుగా ఆయన కబ్జాల గురించి కూడా పట్టించుకోవటం లేదు. హైడ్రాను ఒక సర్టిఫై ఏజెన్సీగా చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాం. దాని కారణంగా ఇళ్లు కొనే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండకుండా చూడాలి.

**తొమ్మిదిరేకులలో ఆడబిడ్డల బాధ చూస్తే గుండె చెరువయ్యింది**

'ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు సంబంధించి భూములు పోతున్నాయంటే తొమ్మిది రేకుల గ్రామానికి వెళ్లాం. ఇక్కడ నాలుగు సార్లు ఆలైన్‌మెంట్ మారింది. బీఆర్ఎస్ హయాంలో రెండుసార్లు, కాంగ్రెస్ వచ్చాక రెండుసార్లు మార్చారు. ఈ కారణంగా పేద, చిన్న రైతుల భూమి పోతున్నాయి. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు సంబంధించి ఒక్కో చోట ఒక్క విధంగా ఆలైన్‌మెంట్ చేస్తున్నారు. ఇక్కడ నాలుగు సార్లు ఆలైన్‌మెంట్ మారటానికి పెద్దోళ్ల భూములు ఉండటమేనని స్థానికులు చెబుతున్నారు. రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలోని అమన్‌గల్, మాడుగుల మండలాల్లో సిఎం సోదరులు, మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యులకు, బీఆర్ఎస్ నేతల భూములు ఉన్నాయి. అసలు ఆర్ఆర్ఆర్ మనకు ఎంత అవసరమన్న దానిపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలుస్తాం. బాధితులందరినీ ఆయన దగ్గరకు తీసుకెళ్తా. చాలా అశాస్త్రీయంగా ప్రాజెక్టను చేపడుతున్నారు. మళ్లీ రీ సర్వే చేయాలని కోరుతాం. ఇదే విషయంపై నితిన్ గడ్కరీకి ముందుగా లేఖ కూడా రాస్తాం. అభివృద్ధికి నేను వ్యతిరేకం కాదు. కానీ ఆ పేరుతో అన్యాయం జరగవద్దు. అవసరమైతే ఆరు నెలలు ఆలస్యమైన పర్వాలేదు. కాని మళ్లీ సర్వే చేసి ప్రభుత్వ భూమి ఎక్కువ, ప్రజల భూములు తక్కువ ఉండే విధంగా చూడాలని కోరతాం. ఒరిజినల్ ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టను మెదక్‌లో వంకర టింకర తిప్పారు. షాబాద్, షాద్‌నగర్, మెదక్‌లో కూడా అంతే జరిగింది. ఈ విషయంలో కచ్చితంగా మేము లీగల్ ఫైట్ కూడా చేస్తాం. తొమ్మిది రేకుల గ్రామంలో ఆడ బిడ్డల బాధ చూస్తే గుండె చెరవయ్యింది' అని పేర్కొన్నారు.

**ఏ పెద్ద ప్రాజెక్ట్ వచ్చినా రంగారెడ్డికి ఒరిగిందేమీ లేదు**

హైదరాబాద్‌కు కంఠహారం మాదిరిగా ఉండే జిల్లా రంగారెడ్డి. పేరుకేమో తలసరి ఆదాయం అత్యధికంగా ఉన్న జిల్లా. కానీ ఇక్కడి ప్రజలకు మాత్రం సరైన ఫలాలు అందడం లేదు. అసలైన రంగారెడ్డి వాసికి ఏమాత్రం ప్రయోజనం దక్కలేదు. ఫ్యాబ్ సిటీ, ఫ్యూటర్ సిటీ ఇలా ఏ పెద్ద ప్రాజెక్ట్ వచ్చినా రంగారెడ్డి జిల్లాకే వస్తుంది. కానీ ఇక్కడి ప్రజలకు మాత్రం లాభం లేదు. జిల్లాలోని యువతకు ఉద్యోగాలు కూడా రావటం లేదు. మహేశ్వరంలో ఎన్నో మిగతా 2లో



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

## నెలకు 6,500 కోట్ల వడ్డీ కడుతున్నాం

**బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పులు నెత్తినవేసింది**

**అయినా బడుగు వర్గాల సంక్షేమాన్ని విస్మరించటంలేదు**

**శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** గిరిజ నుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో గిరిజన చెంచు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న గిరిజన చెంచులకు పక్కా ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పక్క ఇండ్ల ు నాణ్యతతో కూడుకునే విధంగా నిర్మాణాలు చేపట్టాలని సభాపతి అధికారులకు సూచించారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీలో ఇప్పటికే 7 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, 10 లక్షల రూపాయలతో అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఇచ్చిన హామీల ు ఖచ్చితంగా అందజేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ు ఉచితంగా అందిచనున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉన్నదో మీ అందరికీ తెలుసునని, గత ప్రభుత్వ పెద్ద మొత్తంలో 8 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిన వేశారని, నెలకు 6500 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటే మీకు ఇస్తామన్న నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవాళ్ళమని, పెళ్ళిలో మిగతా 2లో

## మీర్జాపూర్ రోడ్డులో మరో ఘోరం

**రెండు కార్లు ఢీ- ఇద్దరు మృతి: ఐదుగురికి గాయాలు**

**మొయినాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** మీర్జాపూర్ వద్ద బస్సు ప్రమాదం విషాదం మరువక ముందే బీజాపూర్ రహదారికి మరో ఘోరం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ఐదుగురు గాయపడ్డారు. మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉదయం 7:30 గంటల సమయంలో బీజాపూర్ రహదారి పై ఎదురెదుగా రెండు కార్లు ఢీ కొట్టుకున్నాయి. కరీమ్ (36) అక్కడికక్కడే మృతి చెందగా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతు లోకేష్ (26) ప్రాణాలు కోల్పోయాడు. మరో ఐదుగురు గాయాలపాలై చికిత్స పొందుతున్నారు. సిఐ పవన్‌కుమార్ రెడ్డి కథనం ప్రకారం.. శుక్రవారం తాండూర్ ప్రాంతానికి చెందిన వంశీధర్ రెడ్డి (46) తండ్రి పాండు రంగారెడ్డి తదితరులు ప్రయాణిస్తున్న హోండా డబ్లూఆర్ కారును ఉదయం 7:30 గంటల సమయంలో మొయినాబాద్ బీజాపూర్ రహదారి ప్రక్కన ఉన్న డైవిన్ పెంటయ్య హోటల్ వద్ద హైద్రాబాద్ నుండి చేవెళ్ల వెళ్తున్న కారు రాంగ్‌రూట్‌లో వచ్చి ఢి కొట్టింది. ఈ ప్రమాదంలో సుజాత, రోజా, డ్రైవర్ వెంకట్ గాయపడ్డారు. వెంకట్‌కి తీవ్రమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. రాంగ్‌రూట్‌లో వచ్చిన క్యాబ్ డ్రైవర్ కరీమ్ (36) అక్కడికక్కడే మృత్తి చెందాడు. అదే వాహనంలో ఉన్న లోకేష్(24)ను భాస్కర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతి చెందాడు. కారులో ఉన్న అక్కిల్, బాబురావులకు తలకు చిన్న గాయాలు అయ్యాయి. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు వంశీధర్ రెడ్డిని తహశీల్దార్ గౌతమ్ కుమార్ పరమార్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బిందిని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజాపూర్ రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఒక్క సంఘటన మరవకముందే మరో సంఘటన చోటుచేసుకొవడం బాధాకరమన్నారు, రోడ్డు పనులను త్వరిత గతిన పూర్తిచేసేలా పై అధికారులకు తెలుపుతామన్నారు.



బీజాపూర్ రహదారిలో ప్రమాద దృశ్యం



జగ్గంగూడలో తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తదితరులు

## ధాన్యం కొనుగోలు కేద్రం తనిఖీ

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) నవంబరు 21, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగు సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ కేంద్రాల ఇన్‌చార్జిలు చూడాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి వారిని ఆదేశించారు. శుక్రవారం శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన శామీర్‌పేట, జగ్గంగూడ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. ఆయా గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వడ్లు మిగతా 2లో

## జానంపేటలో పోలీసు జల్లెడ

**హాట్‌స్పాట్స్‌లో 234 మందితో కార్డన్ సెర్చ్ ఆపరేషన్**

**24 వాహనాలు సీజ్**

**ఆరు బెల్టు షాపులపై కేసులు..**

**షాద్‌నగర్, నవంబర్ 21, ప్రభాతవార్త :** ప్రజల్లో భద్రతాభావాన్ని పెంచి అబద్ధతను తొలగించేందుకే కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాలను పోలీసు శాఖ చేపట్టిందని శంషాబాద్ డిసిపి రాజేష్ స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ప్రాంతంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్య జరిగిన ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కోసం శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్ నగర్ ఏసిపి ఎస్. లక్ష్మీ నారాయణ హాజరయ్యారు. స్థానిక పట్టణ సిఐ విజయకుమార్ తో పాటు ఈ ఆపరేషన్‌లో సిఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, అదేవిధంగా లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు సిసిఎస్ ఎస్ఓటి ట్రాఫిక్ విభాగాలకు చెందిన సిబ్బంది అలాగే ప్రత్యేక బెటాలియన్ పోలీసులు మొత్తం 234 మంది కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో పాలుపంచుకున్నట్లు డిసిపి రాజేష్ మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఫరూక్ నగర్ ప్రాంతంలో పోలీసులు విస్తృత గాలింపులు సోదాలు నిర్వహించి సంబంధిత పత్రాలు నంబర్ ప్లేట్లు లేని 24 వాహనాలు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న 6 బెల్టు షాపులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే 10 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, రెండు షాపుల్లో అక్రమ గుట్కా విక్రయాలు జరుపుతున్న షాపులను గుర్తించి మిగతా 2లో



పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్‌లు, మద్యం సీసాలు

## డూప్లి కేటుగాళ్లు

**కీసర, నవంబరు 21, ప్రభాతవార్త :** కీసర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నకిలీ డాక్యుమెంట్‌లను సృష్టించి రూ.40 లక్షల విలువ చేసే ఓ స్థలాన్ని కబ్జాచేయడమే కుండా రిజిస్టేషన్ చేయించుకున్న ఉదంతం వెలుగు చూసింది. సిఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రాలో నివాసం ఉండే కోటీశ్వరి 1989లో నాగారం భవానీ నగర్ కాలనీలో 159 గజాల కొనుగోలు ప్లాట్‌ను చేసింది. స్థానికులైన మహమ్మద్ పాషా, సత్తు మహేష్, కిరణ్ వారి అనుచరులు కలిసి ఆ భూమికి సంబందించి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. అప్పటి సబ్ రిజిస్టార్ ఎండి రహమాన్‌తో కుమ్మక్కై ఆ స్థలాన్ని తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం ఆ స్థలాన్ని కబ్జా చేసి ప్రైవేటు హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ నుండి సుమారు 35 లక్షల రూపాయలు రుణం తీసుకుని అందరూ సమానంగా పంచుకున్నారు. ఈ నకిలీ కేటుగాళ్లు 2022 నుండి ఇప్పటి వరకు కీసర, ఘట్‌కేసర్, శామీర్‌పేట్ పరిసర ప్రాంతాల్లో కనీసం 15 పైగా ప్లాట్లను టార్గెట్ చేసి నకిలీ డెత్ సర్టిఫికెట్లు, లీగల్ హెయిర్ సర్టిఫికెట్లు, ఫేక్ ఐడి కార్డులు, రబ్బరు స్టాంపులు డూప్లికెట్ సేల్స్ ఆధారంగా విక్రయాలు చేసి కొన్నింటిపై బ్యాంకులు, హౌసింగ్ సంస్థల్లో భారీ ఎత్తున రుణాలు తీసుకున్నారు. బాధితురాలు కోటీశ్వరి ఫిర్యాదు మేరకు కీసర పోలీస్ సిబ్బంది మౌలాలి, మిగతా 2లో

**నకిలీ డాక్యుమెంట్‌లతో 15 ప్లాట్లు కబ్జా**
**రిజిస్ట్రేషన్ చేయించి పెద్ద ఎత్తున బ్యాంకులోన్లు**
**కీసరలో ఓ బాధితురాలి ఫిర్యాదుతో కదిలిన డొంక**
**పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసిన దారుణాలు**
**37 మంది కీలక పాత్రధారులుగా నిర్ధారణ**
**17 మంది అరెస్ట్**



అక్రమాలకు నిలయంగా మారిన కీసర సబ్ రిజిస్టార్ కార్యాలయం



## తాగుబోతులకు అడ్డా

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అసాంఘిక పనులు**

**నందిగామ, నవంబరు 21 ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు, తాగుబోతులకు అడ్డగా మారింది. చీకటి పడిందంటే చాలు మద్యం ప్రియులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి దూరి మద్యం సేవించి బాటిలను ఎక్కడపడితే అక్కడ పారవేస్తూ వెళ్తున్నారు. కొత్తగా నిర్మించిన ఇళ్లల్లో ఉన్న కిటికీలు, కరెంటు వస్తువులు, ప్లంబింగ్ పైపు లు కాజెసిన సంఘటనలు ఉన్నాయి. అతిగతి లేక నిర్మానుష్యంగా మారిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు వాచ్ మెన్ నియమించాలని ఎమ్మెల్యేను మొర పెట్టుకుంటున్నారు.

## ఐఐటి, నీట్ అకాడమీ కరపత్రాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, నవంబరు 21, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలో నూతనంగా ఐఐటీ మరియు నీట్ కు సంబంధించి అకాడమీ సెంటర్ కు సంబంధించిన కరపత్రాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్ నగర్ నియోజక వర్గంలో నేటి వరకు ఐఐటి, జేఈఈ, నీట్ కోర్సులకు సంబంధించి ఒక్క అకాడమీ కూడా లేదని, దీంతో ఈ ప్రాంతానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ఐఐటీ, నీట్ కోచింగ్ తీసుకోవడానికి వెళ్తున్నారన్నారు. షాద్ నగర్ లో ఏర్పాటు చేస్తున్న ఈ అకాడమీలో అనుభవిజ్ఞులైన ఫ్యాకల్టీతో కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, నందిగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు చంద్రపాల్ రెడ్డి, నవనీత, ఆలూరి దేవేందర్, బాపు సింగ్, కే యోగేందర్, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, ఆంజనేయులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పతే కఠిన చర్యలు

### : పరిగి డిఎస్పి శ్రీనివాస్

**పూడూరు, నవంబరు 21, ప్రభాతవార్త :** అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పరిగి డిఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మన్నెగూడ గ్రామంలో కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అనుమానాస్పద వ్యక్తుల ఇండ్లను తనిఖీచేసి సరియైన పత్రాలు, నెంబరు ప్లేట్లులేని 44 వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ దరించాలని సూచించారు. ఎటాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చట్టవ్యతిరేక కార్యక్రమాల నిర్మూలన కోసం, అక్రమ రవాణాలను అరికట్టడానికి గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని వివరించారు. ప్రజల శాంతిభద్రతలకు కట్టుబడి ఉన్నామని కాలనీల్లోని ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకూడదని, గుర్తుతెలియని వ్యక్తులు అనుమానా స్పదంగా తిరిగితే స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. యువత చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, ప్రజల సహాకారంతో నేరాల నియంత్రణ సాధ్య మౌతుందని, సైబర్ నేరాలపట్ల ప్రజలు అవగాహన కల్గిఉండాలని తెలిపారు. ప్రజల రక్షణ కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. సైబర్‌నేరాలకు గురైనవారు 1930నెంబరుకు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి, 100మంది పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఆఫీసర్‌ల కోసం నూతన భవన నిర్మాణం

**మొయినాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెవెన్యూ సిబ్బంది కోసం గ్రామ పంచాయితీ ఆఫీసర్‌లను నియమించిదంతో ఇటు అధికారులకు ఆటు ప్రజలకు గ్రామపాలన అధికారులతో పనులు చక్కచక్క జరుగు తున్నాయి, రెవెన్యూ సిబ్బంది కంతటికి కార్యాలయంలో సరిపోకపోవడంతో



ఎమ్మెల్యే . గ్రంథాలయ చైర్మెన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

నూతనంగా ఆఫీసులు నిర్మాణం చేపట్టారు, తహసీల్దార్‌కార్యాలయం ఆవరణలో నూతన గ్రామ పాలన ఆఫీసర్ల కార్యా లయాన్ని ప్రారంబోత్సవం ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా ప్రారంభించారు, అనంతర సిబ్బందికి నీటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు నూతనంగా వేసిన బోర్లు ప్రారంభించారు, ఈ కార్యాక్రమంలో ఎమ్మార్వో గౌతమ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది తధితులు పాల్గొన్నారు,

## చేవెళ్ల నుంచి గచ్చిబౌలి ఆర్టీసీ సేవలు ప్రారంభం

**చేవెళ్ల, నవంబరు 21, ప్రభాతవార్త :** చేవెళ్ల నుంచి గచ్చిబౌలి ఆర్టీసీ సేవలను మెహిదీపట్నం డిఎం బీవీకే మూర్తి ప్రారంభించారు.





హైదరాబాద్ సిటీ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ ఆదేశాలతో చేవెళ్ల నుంచి గచ్చిబౌలి వరకు సేవలు అందజేయడం జరుగుతుందన్నారు.

## బూటకపు ఎన్‌కౌంటర్లు ఆపాలి: పద్మ



-ఘట్‌కేసర్‌లో సీపీఐ బస్సుయాత్రకు ఘనస్వాగతం

**ఘట్‌కేసర్, నవంబరు 21, ప్రభాతవార్త:** బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్రం దేశానికి కావాలని నినదించి ఉద్యమించి ఉరికొయ్యలను ముద్దాడిన భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను తొక్కి పెట్టాలనుకున్న బిజెపికి ప్రజలే గుణపాఠం చెబుతారని సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యురాలు పశ్య పద్మ అన్నారు. సీపీఐ బస్సుయాత్ర ఘట్‌కేసర్ పట్టణానికి చేరుకోవడంతో స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. డిసెంబర్ 26న తేదీన ఖమ్మంలో జరుగనున్న సీపీఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బాసర నుంచి ప్రారంభమైన సీపీఐ బస్సు జాతీ మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని ప్రవేశించింది. ఈసీఐఎల్ నుంచి మేడిపల్లి మీదుగా ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ కూడలి వరకు యాత్ర రాగా ఘట్‌కేసర్ సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో భారీఎత్తున జాతా బృందానికి మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ స్వాగతం పలికారు. జాతాకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యురాలు పశ్య పద్మ, వలి ఉల్లా ఖాద్రి, ఉప్పలయ్య, నరేంద్రప్రసాద్‌లకు పార్టీ నాయకులు పూలమాళలు వేసి స్వాగతం పలికారు. పద్మ మాట్లాడుతూ సీపీఐ అనేక సంఘాలను నిర్మాణం చేసిందని, విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక, కర్షక, మేధావి వర్గాలతో వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ప్రజాసంఘాలకు దిశానిర్దేశం చేసిందన్నారు. ఏప్రజా పోరాటంలో లేని బిజెపి యువతను తప్పుదారి పట్టించేవిధంగా వ్యక్తీకరణలు, అబద్దాలతో కూడిన భావజలాన్ని ప్రచారం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నదనాఅన్నారు. ప్రశ్నించే గొంతులను ఉద్యమ కారులను అక్రమ కేసులతో నిర్బంధిస్తుందన్నారు. వావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని కాల్చి చంపి ఎన్‌కౌంటర్ అంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తున్నదని, బూటకపు ఎన్‌కౌంటర్‌లు బిజెపి చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు, రోడ్ల మీదకి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతాయాత్రకు నాయకత్వం వహిస్తున్న బృందానికి ఘట్‌కేసర్ నాయకులు వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు విఎస్.బోస్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జి.దామోదర్‌రెడ్డి, డిజి.సాయిలుగౌడ్, కల్లూరి ధర్మేంధ్ర, సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, జిల్లా సీనియర్ నాయకులు కల్లూరి జయచంద్ర, సయ్యద్‌ఖదీర్, ఎస్.సదాశివ, శ్రీనివాస్‌చౌదరి, కె.సంజీవ, మున్సిపల్ నాయకులు ఎం.రాంచందర్, జి.సువర్ణ, ఎస్.రాంకుమార్, బి.కృష్ణ, శ్రీరాములు, శంకరయ్య, రామచంద్రయ్య, ఎజ్జల శివకుమార్, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు సత్యప్రసాద్, రచ్చ కిషన్, యాదయ్య, దశరథ్, బొట్టు రమేశ, మహాలక్ష్మి, మాధవి, ప్రమీల, చంద్రయ్య పాల్గొన్నారు.

# ‘హైడ్రా’మా ఇంకెంత కాలం?





ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎలిమినేడు గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న కవిత

(మెదటిపేజీ తరువాయి)

సంస్థల్లో కనీసం లేబర్‌గా కూడా మనవాళ్లను తీసుకోవటం లేదు. కచ్చితంగా మనం గట్టిగా అడిగినప్పుడే న్యాయం జరుగుతుంది. కంపెనీలు వచ్చినప్పుడు స్థానికులకు ఎంత శాతం ఉద్యోగాలు కల్పిస్తారో అడగాలి.

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే చెప్పేవనీ అబద్ధాలే**

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు 9 వేల కోట్లు, కాంగ్రెస్ వచ్చాక 650 కోట్లతో అభివృద్ధి చేశానని చెబుతున్నాడు. అక్కడ గుంతలు లేని ఒక్క రోడ్ కూడా లేదు. తెలంగాణ రాకముందు 64 చెరువులు ఉంటే ఇప్పుడు చాలావరకూ కబ్జా గురయ్యాయి. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు కూడా. గోపన్‌పల్లి, గచ్చిబౌలి పెద్ద చెరవు, ఖానామెట్, చందానగర్, మియాపూర్, మదీనాగూడలో చెరువులు కబ్జా అయ్యాయి. పీఏ నగర్‌లో రెండుసార్లు శ్మశాన వాటికకు నిధులు ఇచ్చినా కాంపౌండ్ వాల్ కట్టలేదు. దీంతో ఇళ్లలోకి పాములు వస్తున్నాయన్నారు. పీఏ నగర్, హఫీజ్ పేట, చందానగర్, మియాపూర్‌లో రోడ్లు బాగాలేవన్నారు. 10 వేల కోట్లతో అభివృద్ధి చేశామని చెబుతున్నప్పటికీ కనీసం రోడ్లు కూడా బాగుచేయలేదు.

భుపాల్ నగర్, జలాల్‌బాబా నగర్‌లో 2 వేల కుటుంబాలకు పట్టా చేయాల్సి ఉంది. 20 ఏళ్లుగా అన్ని పార్టీల వాళ్లు వారికి హామీలు ఇస్తునే ఉన్నారు. కానీ ఇప్పటి వరకు న్యాయం చేయడంలేదు. అటవీ శాఖకు ప్రభుత్వం భూమి ఇస్తే ఈ సమస్య తీరుతుంది. పక్కనే ఉన్న కిషన్‌బాగ్‌లో మాత్రం పట్టాలు ఇచ్చారు. భుపాల్ నగర్, జలాల్ బాబానగర్ సమస్యను కూడా సీఎం రేవంత్‌రెడ్డి పరిష్కారం చేయాలి.

**షాద్‌నగర్ సమస్యలను పట్టించుకోరేం?**

షాద్‌నగర్‌లో బిల్‌క్లింటన్ వచ్చినప్పుడు కట్టిన హాస్పిటల్‌నే ఇంకా వినియోగిస్తున్నారు. ఆ భవనం పెచ్చులు ఊడుతోంది. పక్కనే కట్టిన వంద పడకల హాస్పిటల్‌కు దాన్ని మార్చాలి. ఆటో నగర్ డంపింగ్ యార్డ్ సమస్య తీరుస్తామని అన్ని పార్టీల నాయకులు హామీలు ఇచ్చారు. గతంలో ఇక్కడ నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా ఉన్నారు. ఇప్పుడు ఈటల ఎంపీగా ఉన్నారు. అయినా ఈ సమస్యపై ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎందుకు కదలటం లేదన్నారు. ఎలిమినేడులో ఏరో స్పేస్ ప్రాజెక్ట్ కోసం భూములు తీసుకున్నారు. కానీ ఇప్పటికీ అక్కడికి ఒక్క కంపెనీ కూడా రాలేదన్నారు. భూములు తీసుకున్నప్పుడు ధర తక్కువగా ఉంది. ఇప్పుడు ఎకరా మూడు కోట్లు పలుకుతోంది. కానీ రైతులు మాత్రం ఆ భూమి కోల్పోయారు. వారికి న్యాయం చేయాలని అడిగేందుకు వెళితే వారిని రాకుండా మాజీ ఎమ్మెల్యే, తాజా ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. అయిన సరే మహిళలు మాత్రం పెద్ద ఎత్తున వచ్చారు. అన్నలు రాకపోయినా వారి కోసం పోరాటం చేస్తాం. ఇబ్రహీంపట్నం చెరువు, భూదాన్ భూములు ఎవరు కబ్జా చేశారో ఆలోచన చేయాలి. కచ్చితంగా భూదాన్ భూముల చెర విడిపించాలి. ఫార్మాసిటీ భూముల్లో ఫ్యూచర్ సిటీ, ఫిఫ్త్ సిటీ అంటున్నారు. అసలు ఫార్మా సిటీకి కండిషనల్ భూ సేకరణ చేశారు. ఒక వేళ అక్కడ ఫార్మా సిటీ కట్టకపోతే భూములు తిరిగి రైతులకు వాపస్ ఇవ్వాలి. సినిమా వాళ్లకు, కంపెనీలకు ఆ స్థలం ఇస్తామని చెబుతున్నారు. అసలు ఉన్న సిటీని బాగు చేయకుండా ఏమీ లేని చోట ఎందుకు చేస్తున్నారు. ముందు ఉన్న మన సిటీని బాగుచేయలి. ఫార్మా కంపెనీలు పెట్టకపోతే రైతుల భూములు వారికి వాపస్ ఇవ్వండి. లేదంటే వారి తరఫున కోర్టుకు వెళ్లి పోరాటం చేస్తాం.

**జాగృతి జనం బాట ఆరభం మాత్రమే**

జాగృతి జనం బాట ప్రారంభం మాత్రమే. తమ పోరాటం నిరంతరం కొనసాగు తుంది. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు జాగృతి పనిచేస్తుంది. జనం బాటలో భాగంగా మా దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను పోరాటం చేస్తాం. కమిటీలు వేసుకొని, క్యాడర్ బలోపేతం చేసుకుంటాం. ఇప్పటికే మేము ప్రస్తావించిన చాలా అంశాల్లో ప్రభుత్వం, అధికారుల నుంచి స్పందన వచ్చింది.

**లక్ష్మి దేవరపల్లి ప్రాజెక్ట్ కట్టాల్సిందే**

రంగారెడ్డి జిల్లాలో లక్ష్మి దేవరపల్లి ప్రాజెక్ట్ కట్టాల్సిన అవసరముంది. ఆ ప్రాజెక్ట్ ఉద్యమంలో అక్కడకు పోని నాయకుడు లేడు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో, కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం అక్కడ శిలాఫలాకం కూడా వేయలేదు. సీఎం ఈ ప్రాజెక్ట్ రద్దు చేసి కొడంగల్, నారాయణపేట్ ప్రాజెక్ట్ కడుతామంటున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మేలు చేసే లక్ష్మి దేవరపల్లి ప్రాజెక్ట్ కట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

**బతుకమ్మ చీరలు మహిళలందరికీ ఇవ్వాలి**

ఆడబిడ్డల సమస్యలపై తర్వలో ప్రత్యేక కార్యాచరణ తీసుకుంటాం. జనం బాట పూర్తైన తర్వాత మహిళలకు రూ.2500 కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. బతుకమ్మ చీరలకు ఇందిరమ్మ చీరలని పేర్లు పెట్టటాన్ని వ్యతిరేకిసున్నాం.

ఢిల్లీ బాసులను మెప్పించాలని చూస్తున్నారు. బతుకమ్మ మన సంస్కృతి. ఆడబిడ్డలు ఆ పేరును సెంటిమెంట్‌గా భావిస్తున్నారు. అదే విధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌ల వాళ్లకే చీరలు ఇస్తున్నారు. వారికి మాత్రమే కాదు, బతుకమ్మ చీరలు ఇచ్చినట్లు అందరికీ ఇవ్వాలి. లేదంటే మిగతా తెలంగాణ ఆడబిడ్డలను అవమానించినట్టే. నా రాజీనామాను ఆమోదిస్తే కాంగ్రెస్‌కు ఇబ్బంది అవుతుందేమోనని, ఇప్పటికీ పదిసార్లు రాజీనామా ఆమోదించాలని కోరానన్నారు.

## గ్రేటెడ్ కమ్యూనిటీ విల్లాస్‌ల్లో హాస్టళ్ల నిర్వాహణలా..?

**..రెసిడెన్షియల్ విల్లాస్‌లో కొనసాగిస్తున్న వాణిజ్య కార్యకలాపాలు**

**.. మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 21, ప్రభాతవార్త:** జిల్లాలోని ఘట్‌కేసర్ మున్సిపాల్టీ పరిధిలోని మోదీ సన్ షైన్ పార్కు ఫేస్-1లో గ్రేటెడ్ కమ్యూనిటీ రెసిడెన్షియల్ ఏరియాలో సుమారు 10నుంచి 15విల్లాస్‌లలో బాలికల హాస్టళ్లను కొందరు నిర్వహిస్తున్నారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరికి ఆ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా లోని ఘట్‌కేసర్ మున్సిపాల్టీ పరిధిలోని ఆ గ్రేటెడ్ కమ్యూనిటీ విల్లాస్‌లకు రెస్‌డెన్షియల్ అనుమతి మాత్రమే ఉందని, వాటిల్లో బాలికల హాస్టల్స్‌ను కొందరు నడుపుతున్నారని తగు చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు కోరుతూ కలెక్టరేట్‌లో రాతపూర్వకంగ ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి వాణిజ్య కలాపాలకు ఎలాంటి సీఎల్యూ, ట్రేడ్‌లైసెన్స్, పోలీసు, ఎన్ఒసి, ఫైర్‌సేఫ్టీ వంటివి లేకుండానే బాలిక హాస్టల్స్‌ను నడుపుతున్నారని అన్నారు. రాత్రి సమయంలో అనవసర రాకపోకలతో పాటు వాటిల్లో అర్ధ రాత్రి బర్త్‌డేలు, ఇతర సెలబ్రేషన్లు నిర్వహించటం వల్ల కాలనీవాసులుగ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. విద్యార్థుల మ్యూజిక్ శబ్దాలతో మరింత ఆందోళన కల్గిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో భద్రత సమస్యలు కూడ తలెత్తుతున్నాయని అన్నారు. అనుమానస్పద వ్యక్తులు వస్తున్నారని, మహిళలు, పిల్లలు భయపడుతున్నారని, వాహనాల పార్కింగ్ సమస్యలు కూడ వస్తున్నట్లు వారు తెలిపారు. వీటి వల్ల కాలనీలో శాంతి, స్వచ్ఛతపై భంగం కలుగుతుందన్నారు. వెంటనే ఆ విల్లాస్‌ను సందర్శించి పరిశీలించి అక్రమ హాస్టళ్ల వాడకాన్ని నిలిపివేయాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆ కాలనీవాసులు కోరారు. అదే విధంగ జిల్లా అదనపు కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు, పోలీసులకు కూడ ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

## భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం

**-మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి**



**అత్తాపూర్, నవంబరు 21, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో వందేమాతరం భారతీయుల్లో స్ఫూర్తి నింపిందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం బీజేపీ డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతరం" 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అకేమ్ మల్లేశ్‌యాదవ్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మ రాజు నర్సింహ, వల్లూరి శ్రీనివాస్, జెం శ్రీను, రామారావు , సీనియర్ నాయకుడు అకేమ్ శివ కుమార్ యాదవ్ లు 120మందివిద్యార్థులతో కలిసి ఉత్సాహంగా పాల్గొని గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ఉత్స వాలను దేశవ్యాప్తంగా జరుగుతున్న 150 ఏళ్ల "వందేమాతరం" సంబరాల్లో భాగంగా నిర్వహిం చడం జరుగుతుందని విద్యార్థుల భాగస్వామ్యం దేశభక్తి స్ఫూర్తిని పెంచడంలో ముఖ్యపాత్ర పోషించిందన్నారు.

## చలి గాలులతో ఇళ్లకే ప్రజలు పరిమితం



చలికాలం సందర్భంగా స్వెట్టర్లు ఖరీదు చేస్తున్న ప్రజలు

**చార్మినార్, నవంబరు 21 ప్రభాతవార్త :** చలి రోజు, రోజుకు పెరగటంతో రాత్రి వేళల్లో పాతబస్తీలోని రహదారులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. చలిని తట్టుకోలేక ప్రజలు అత్యవసర పరిస్థితులలో మాత్రమే బయటకు వస్తున్నారు. వాతావరణం చాలా చల్లగా ఉండటంతో ప్రజలు ఇండ్లకే పరిమితమవుతున్నారు. చలిని తట్టుకోలేక ప్రజలు స్వెట్టర్లు ధరిస్తున్నారు. మదీనా సమీపంలోని మహ్మద్ క్యాప్ మార్ట్‌తో పాటు పలు దుకాణాలలో ప్రజలు స్వెట్టర్లు, జాకెట్లు, మఫ్లర్లు కొనుగోలు చేస్తున్నారు. నిత్యం కొనుగోలుదారులతో రద్దీగా ఉండే పటేల్ మార్కెట్, గాడ్‌గిఫ్ట్ మార్కెట్, ఆర్‌జెమార్కెట్ ముంతాజ్ మార్కెట్, ఆర్‌జె మార్కెట్, మదీనా మార్కెట్‌తో పాటు పాతబస్తీలోని వస్త్రాలు మార్కెట్లు రాత్రి వేళల్లో నిర్మానుష్యంగా ఉంటున్నాయి. చలి కారణంగా చార్మినార్ పరిసర ప్రాంతాలు, లాడ్‌బజార్‌లోని షాపులు వెల వెల బోతున్నాయి. చలి ఎక్కువగా ఉండటంతో ఉప్పుగూడ , ఛత్రినాక, శివగంగానగర్, శివాజీనగర్, కందికల్ గేట్, లలితాబాగ్, అలియాబాద్ ప్రాంతాలలోని బస్తీ వాసులు వేకువ జామున కట్టెలతో మంటలు పెట్టుకుని వెచ్చదనం కోసం మంటలు ముందు కూర్చుంటున్నారు. చలి గాలులు ఎక్కువగా ఉండటంతో పాతబస్తీ వాసులు ఇండ్లకే పరిమిత మవుతున్నారు.

## జానంపేటలో పోలీసు జల్లెడ

(మొదటి పేజీ తరువాయి)

గుట్కాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజల భద్రత కోసమే..సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు డిసిపి రాజేష్ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎక్కువ నేరాల సంఖ్య, గందరగోళ పరిస్థితులు, ఎక్కువ హాట్ స్పాట్స్, అల్లర్లు తదితర సమస్యాత్మక ప్రాంతాలను ఎంపిక చేసి అక్కడ ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాలను పోలీసు శాఖ ఏర్పాటు చేస్తుందని డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రజలకు ఎవరికీ ఇబ్బంది పెట్టడానికి కాదని ప్రజల్లో ఒక భద్రతాభావం పెంచడానికి మాత్రమే వీటిని నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఎంతో చక్కగా సహకరించారని అదేవిధంగా మీడియా కూడా సహకరించిందని డీసీపీ రాజేష్ స్పష్టం చేశారు. షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని పోలీస్‌స్టేషన్ల సిబ్బందితోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రత్యేక బలగాలు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో పాలుపంచుకున్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

**..చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**షాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలను లబ్ధిదారులు



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో షాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.33,03,828 కళ్యాణ లక్ష్మీ , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.4,63,000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలి విడతగా రంగారెడ్డికి లక్షన్నర చీరెలు

(మొదటి పేజీ తరువాయి)

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఆడపడుచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతిఏటా దసరా సమయంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఐతే రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ చీరల పంపిణీ కొనసాగించడానికి చకచక ఏర్పాట్లు చేసినప్పటికి రాష్ట్రప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు తొలి విడుత లక్ష55వేల చీరలను జిల్లాలోని తుక్కుగూడ గోదాములకు తరలించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా గతంలో రేషన్ కార్డుల ఆధారంగా చీరల పంపిణీ చేశారు. ప్రస్తుతం స్వయం సహాయక సంఘాల సభ్యులకు మాత్రమే ఈ చీరలను అందించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘాలు, ఆ సంఘాల్లో ఉన్న సభ్యుల ఆదారంగా చీరలను జిల్లాకు కేటాయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంపిణీ చేసిన చీరలకు భిన్నంగా ప్రస్తుతం సిరిసిల్ల నేత కార్మికుల చేతుల మీదుగా తయారు చేయబడిన చీరలను మాత్రమే పంపిణీ చేయనున్నారు. ఈ చీరల్లో కూడా నాణ్యతతో కూడిన చీరలు, పలు డిజైన్లలో తయారు చేయించారు. చెక్స్ డిజైన్లు, బంగారు, వెండి, జెర్రీ, అంచూ చీరలు ఈ సారి ప్రత్యేకమని జిల్లా అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ సారి మాత్రం ఒక్కొక్కరికి ఒక చీర మతామే పంపిణీ చేయనున్నారు. గతంలో చీరల్లో నాణ్యత లోపించిందనే విమర్శలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి ప్రభుత్వం చీరల నాణ్యతలో తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో బాగంగా రెండు రకాల చీరలను తయారు చేయించారు. 6.5 మీటర్లు, 9 మీటర్ల పొడువు చీరలను తయారు చేయించినట్లు సమాచారం.

## ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

దింపు సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చూసుకోవాలని అన్నారు. రైతులకు వడ్లలను తడి, తాలు, దుమ్ము లేకుండ తూర్పార బట్టి ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకవచ్చేలా రైతులకు చెప్పాలన్నారు. వరి కోత సమయంలో వరికోతల యంత్రాల వారితో మాట్లాడి ఒక క్రమపద్ధతిలో ధాన్యాన్ని కేంద్రాలకు వచ్చే విధంగ చూసుకోవాలని ఇన్‌చార్జిలకు ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొన్న వెంటనే ట్యాబ్‌లో (ఆన్‌లైన్‌లో) రైతు వివరాలు నమోదు చేయాలని ఇన్‌చార్జిలను ఆయన ఆదేశించారు. రైతు తమ ధాన్యం అమ్మిన 48గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమచేయటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. అయితే వరిధాన్యంను విక్రయించుకున్న రైతులకు వరిధాన్యం ఏ గ్రేడ్ క్వింటాలుకు 2,389రూపాయలు, కామన్ రకంకు 2,369రూపాయలు, సన్న రకం వరి ధాన్యంకు క్వింటాలుకు 2,389రూపాయలతో పాటు 500రూపాయలు బోనస్ చెల్లించటం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 14వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి వరిధాన్యంను కొనుగోలు చేయటానికి జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. రైతులకు వరిధాన్యం తీసుకరావటానికి ఖాళీ బస్తాలు అందుబాటులో పెట్టాలని రైతులు కూడ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకరావటం జరుగుతుంది. ఇప్పటికే శామీర్‌పేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తగు ఏర్పాట్లు చేశామని శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక జిల్లా వ్యాప్తంగ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు వరిధాన్యం తీసుకరావటం కోసం వరి కోతలు, వడ్లను ఎండబెట్టి కేంద్రాలకు తరలించటానికి రైతులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పర్యటనలో శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, జిల్లా ఫౌరసరఫరాల మేనేజర్ ఎల్.సుగుణబాయి, డిసిఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, డిసిఓ వెంకట్‌రెడ్డిలు, జగ్గంగూడ మాజీ సర్పంచు సిహెచ్ విష్ణువర్దన్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నెలకు 6,500 కోట్ల వడ్డీ కడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తులం బంగారం కూడా వచ్చేదని ఇట్టి విషయాలు మీరు అర్థం చేసుకోవాలని స్పీకర్ తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగుపడగానే మీకు ఇస్తామన్న అన్ని హామీల ౹ అమలు చేస్తామని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, గిరిజన చెంచులకు ఇల్లు కలిగి ఉండడం ఒక కళ అన్నారు. జిల్లాకు గిరిజ నుల కోసం 521 ఇళ్ళ ను ప్రత్యేక కోటా కింద మంజూరు దం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీవాసులకు 29 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల ౹ అందజేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ౹ పకడ్బందీగా నిర్మించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిటి డబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ దశరథ్ సింగ్ రాథోడ్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డూప్లి‘కేటుగాళ్లు’

(మొదటి పేజీ తరువాయి)

దమ్మాయిగూడ, ఘట్‌కేసర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో తీగలాగితే డొంక కదిలినట్లు వీరి అక్రమాల చిట్టా బయటపడింది. ఈ కుంభకోణంలో 37 మంది పాత్రధారులుగా ఉండగా కిరణ్, మహేష్ వారి అనుచరుతోపాటు స్టాంప్, డాక్యుమెంట్ రైటర్‌ల సహ 17 మంది నిందితులను అరెస్టు చేశామని వివరించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. త్వరలోనే వారిని కూడా పట్టుకుని అరెస్టు చేస్తామని తెలిపారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాలలో ఎవరైనా ప్లాట్లు కొనుగోలు చేయదలచిన వారు తమ ప్రాపర్టీలకు సంబంధించిన ఎంకంబ్రెన్ సర్టిఫికెట్లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులను సమయానికి సరిచూసుకోవాలని, ఏవైనా నకిలీ పత్రాలు, అనుమానస్పద రిజిస్ట్రేషన్లు, ఇంపర్సనేషన్ ఘటనలు ఉంటే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

IN THE COURT OF HON'BLE XIV ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.No. 1019 of 2025
BETWEEN:
Etikala Venkatamma & Others ...Plaintiffs
AND
1] Tahasildar, Abdullapur Rev. Mandal, Ranga Reddy District
2. All concerned ...Defendants
To,
All Concerned
NOTICE
All the general public are here by informed that the above named plaintiffs filed the above suit to declare them as the Legal heirs of LATE ETIKALA VEERA REDDY S/O. ETIKALA SUKKA REDDY. The said suit stands posted to 19.12.2025 at 10.30 A.M. for objections / Claims. If no objections are received on the said date before the Hon'ble Court, the matter will be disposed of in accordance with law.
//By Order of the Court//
M/s. LEGIST LAW FIRM
P. SRIDHAR,
K. LAVANYA,
ADVOCATES
FLAT NO: 201, MYTHRI VISHNU PRIYUM APARTMENTS, EAST YADAV NAGAR ROAD NO.8, ALKAPURI COLONY, HYDERABAD-500035.



ఇన్ఫోసిస్ కంపెనీ ప్రతినిధులకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి

## ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయండి

**ఇన్ఫోసిస్ కంపెనీకి వినతి పత్రం అందజేత**

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 21, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని కోరుతూ ఇన్ఫోసిస్ యాజమాన్యానికి శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్‌ర రెడ్డి ఆధ్వర్యంలో పలువురు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇన్ఫోసిస్‌కు చెందిన సిఎస్ఆర్ నిధుల నుండి మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ జడ్పీ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులు నిర్మించాలని, విద్యార్థులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఇన్ఫోసిస్ ప్రతినిధులను కోరారు. మురుగునీటి శుద్ధీకరణ ప్లాంటు, మహిళలకు కల్పించే శిక్షణ సదుపాయలు కల్పించాలని కోరారు. గతంలో తమ సంస్థ నుండి స్వీపింగ్ మిషన్, భూగర్భడ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు ముందుకు వచ్చారని కంపెనీ ప్రతినిధులకు గుర్తు చేశారు. స్థానిక నాయకుల నుండి వినతి పత్రం స్వీకరించిన వారిలో ఇన్ఫోసిస్ సీనియర్ రీజనల్ మేనేజర్ లతసుబ్రమణ్యం, రీజనల్ మేనేజర్ విజయ్ భారత్, మేనేజర్ రాజశేఖర్ కాటారం, స్థానిక నాయకులు జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, కొమ్ముల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోండి

**... మాజీ ఎంపిటిసి**

**కొందుర్గు, నవంబరు 21, ప్రభాత వార్త:** ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకొని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని స్థానిక మాజీ ఎంపిటిసి సభ్యులు కావలి యాదయ్య ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకముల రాములు గౌడ్‌లు లబ్ధిదారులను కోరారు.



శుక్రవారం నాడు మండల కేంద్రంలో దోరేపల్లి మంజుల ,చేవెళ్ల ఇంద్రమ్మలకు మంజూరైన ఇంద్రమ్మ ఇండ్లకుపై కప్పు స్లాబ్ నిర్మాణం పనుల్లో వాళ్ళు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో భాగంగా ఇందులేన గుడులేనీ నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసిందని వాటిని సకాలంలో నిర్మించుకొని సద్వినియోగం చేసుకోవాలని వారు లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చేవెళ్ల కృష్ణయ్య పంచాయతీ కార్యదర్శి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన కాంగ్రెస్ పార్టీ యువనేత

**దౌల్తాబాద్, నవంబరు 21, ప్రభాత వార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,ముఖ్యమంత్రి అనుచరుడు రాజేంద్రప్రసాద్ హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి రాజేంద్రప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సిఎంను కలిసిన రాజేంద్రప్రసాద్

## అయ్యప్ప స్వాములకు అల్పహార ప్రసాదం

**అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన తాటిగడ్డతండా**

**నందిగామ, నవంబరు 21, ప్రభాత వార్త:** నందిగామ మండలం సిడితండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాటిగడ్డ తండాకు చెందిన కారోబార్ జటావత్ శ్రీను నాయక్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద అయ్యప్ప స్వాములకు అల్పహార ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అల్పహార ప్రసాదం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అయ్యప్పలకు అల్పాహార ప్రసాదం వడ్డించే అదృష్టం వరించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. గురు స్వామి మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ మాట్లాడుతూ అయ్యప్పలకు కారోబార్ శ్రీను అల్పాహార ప్రసాదం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వారి జీవితంలో వెలుగులు నింపాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి జటావత్ లక్ష్మణ్ నాయక్, బిచ్చ నాయక్, గోవింద్ నాయక్, హనుమంతు, లచ్చిరాం, జటావత్ శ్రీను నాయక్, వసురామ్, శివ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



స్వాములకు అల్పహార ప్రసాదం వడ్డిస్తున్న కారోబార్ శ్రీను

## అభివృద్ధి చేసిన నాయకుడిపై అక్రమ కేసులా?

**బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ళ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**

**చేవెళ్ల, నవంబరు 21, ప్రభాత వార్త:** తెలంగాణ గర్వించదగ్గ నాయకుడు, కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ళ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేతకాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, కేవలం కేటీఆర్ మీద బురదజల్లడమే పనిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టుకుందన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన కేటీఆర్ మీద, లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపాలని చూస్తే తెలంగాణ సమాజం తిరగబడుతుందన్నారు. ఫార్ములా ఈ రేస్ అనేది హైదరాబాద్ ఖ్యాతి కోసమే తప్ప, అందులో నయా పైసా అవినీతి లేదనే విషయం అందరికీ తెలుసన్నారు. గవర్నర్ వ్యవస్థను వాడుకొని కక్ష తీర్చుకోలనుకోవడం సిగ్గుచేటన్నారు.

## యాచారంలో బాల్య వివాహాలపై అవగాహన

**యాచారం,నవంబరు 21, ప్రభాత వార్త:** బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే చట్టరీత్య నేరమని డాక్టర్ ప్రియాంక పేర్కొన్నారు. శుక్రవారం యాచారం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్



బాల్యవివాహాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఐసిడిఎస్ అధికారులు, విద్యార్థినిలు

ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ప్రియాంక ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ.. బాల్యవివాలు చట్టరీత్య నేరమన్నారు. 18 సంవత్సరాల నిండిన అమ్మాయికి 20 సంవత్సరాలు నిన్ను అబ్బాయికి మాత్రమే పెళ్లి చేయాలని అంతకు తగ్గించి చేసిన గాని చట్టరీత్య నేరమన్నారు. వారిని ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదయితాయని హెచ్చరించారు. బాల్య వివాలను నిర్మూలించడం కోసం ప్రజలంతా సహకరించాలని బాధ్యతగా సమాచారం అంగన్వాడి టీచర్లకి, సిబ్బందికి అందించాలని కోరారు. చిన్నతనంలో పెళ్లిళ్లు చేస్తే అనారోగ్యాల పాలై ఎన్నో ఇబ్బందులకు గురవుతారని ప్రభుత్వం చట్టం తెలుపుతుందని వాటికి అనుగుణంగా ప్రజలంతా నడుచుకోవాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, పీహెచ్ఓ సుందరి, అంగన్వాడి టీచర్లు విజయ, ఎం స్రవంతి, ఆశ వర్కర్లు బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

### కోర్టు ఆదేశాలతో తిరిగి చైర్మన్ పదవిలో రాజేందర్ రెడ్డి

**యాచారం, నవంబరు 21, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో గడిచిన కొంత కాలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ పదవి పై ఉన్న వివాదం తొలగిపోయి చైర్మన్ లను మళ్లీ బాధితులను అప్పగించారు.

శుక్రవారం యాచారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా విధులకు దూరంగా ఉన్న తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న రుణాలు, జీతభత్యాల సమస్య నేటితో ముగిసిపోయిందని పాలకవర్గం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



పిఎసిఎస్ కార్యాలయంలో తిరిగి బాధ్యతలు చేపట్టిన రాజేందర్ రెడ్డి

# మేడ్చల్‌లో బిజెపి నాయకులకు సన్మానం

**మేడ్చల్, నవంబరు 21. ప్రభాతవార్త :** మేడ్చల్ రూరల్ జిల్లాలో బిజెపి బలోపేతం దిశగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా, జిల్లాలో నూతనంగా నియమితులైన జిల్లా పార్టీ కార్యవర్గం మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిశారు. కొత్త టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఈటల రాజేందర్ వారందరికీ శాలువా కప్పి సత్కరించారు.

అదే విదంగా జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ నూతన సభ్యులను ఘనంగా సన్మానించగా, ఇదే సందర్భంలో మేడ్చల్ ఉమ్మడి మండల నాయకులను కూడా మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజ ఆధ్వర్యంలో అందరిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపికి మంచి అవకాశాలున్నాయని, పార్టీ ప్రకటించిన కొత్త కార్యవర్గం ప్రజల మధ్య చురుకైన పాత్ర పోషిస్తూ, గ్రామాల సమస్యలు, ప్రజల ఆవశ్యకతలు అర్థం చేసుకుని వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని, పదవి భాధ్యతను పెంచుతుందని మీలో ప్రతి ఒక్కరూ నిరంతరం పార్టీ కోసం పనిచేయాలనే తపనతో ఉండాలని అప్పుడే పదవికి నిజమైన సార్థకత చేకూరుతుందని అన్నారు.

బలమైన బృందం ఏర్పడిన నేపథ్యంలో మేడ్చల్ జిల్లాలో బిజెపి ప్రభావం గణనీయంగా పెరుగుతుందని, అందరూ సమిష్టిగా పనిచేస్తే పార్టీని ఒక్కో స్థాయిలో మరింత బలపడేలా చేయగలమని పేర్కొన్నారు. ఇంటింటికి పార్టీని తీసుకొని వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, రాబోయే మున్సిపల్, గ్రేటర్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా నియమితులైన మా కమిటీ బృందం ప్రజల మధ్య పనిచేయడానికి సిద్ధంగా ఉందని, నాయకత్వం నుంచి వచ్చిన దిశానిర్దేశాలను అమలు చేస్తూ, ప్రతి మండలంలో బీజేపీ శక్తిని పెంచేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. టీమ్‌గా పని చేస్తే వచ్చే రోజుల్లో మేడ్చల్ రూరల్ జిల్లాలో బీజేపీ ఓ సుస్థిరమైన శక్తిగా నిలుస్తుందని, ఎంపి ఈటల రాజేందర్ సూచనలు మాకు మరింత బలానిచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు హంసరాణి, ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, కోశాధికారి శ్రీకాంత్, కార్యదర్శి నరేందర్ రెడ్డి లను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వంగరి హృదయ్ కుమార్, గనపురం శ్యామ్ సుందర్ శర్మ, గొంగల్ల బల్లేష్, గొనే శ్రీనివాస్, బుద్ధవరం లక్ష్మి, మీర్‌పాటి జైపాల్ రెడ్డి, సింగిరెడ్డి నరేందర్ రెడ్డి, బోడా శ్రీనివాస్ రావు, విలాసగర్ సుధర్షన్, విప్పర్ల హనుమాన్, మందాడి పద్మ రెడ్డి, గాలి సంపత్ యాదవ్, రామిడి బాపిరెడ్డి, చలువాడి ప్రవీణ్‌రావు, కుర్ర పుణ్యారాజు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులను సన్మానించిన ఎంపీ ఈటల రాజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

## బిజెపిని విమర్శించే స్థాయి కవితకు లేదు

**పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**కేశంపేట, నవంబరు 21, ప్రభాత వార్త:** బిజెపిని విమర్శించే స్థాయి కల్వకుంట్ల కవితకు లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారంకేశంపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూబిజెపి పార్టీని విమర్శించే స్థాయి కల్వకుంట్ల కవితకు లేదని అన్నారు.త్రిబుల్ ఆర్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారు అని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మీ కుటుంబం చేసిన అరాచకాలు అందరికి తెలుసని అన్నారు.ప్రజా అవసరాల దృష్ట్యా జాతీయ రహదారులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తే విమర్శించడం కవితకు తగదని అన్నారు.రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడ ఒక్క రోడ్డు కూడ వేయలేని పరిస్థితి మీ కుటుంబ పాలన అని అన్నారు.మీ కుటుంబ పాలనపై రాష్ట్ర ప్రజలు విసిగి చెంది గద్దె దించిన సంగతి మర్చిపోయావా అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు పల్లె అంజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నర్సింలు, జిల్లా నాయకులు కరెడ్ల నరేందర్ రెడ్డి, జిల్లా యువమోర్చ కార్యదర్శి కాణం ఉదయ్ కుమార్ గౌడ్, యువమోర్చ అధికార ప్రతినిధి ముల్తుంకర్ శివాజీ , మండల నాయకులు కుమార స్వామి గుప్తా కనుగుల మహేష్, తలసాని పవన్ కుమార్ ,వెంకటేశ్వర జి, బూత్ అధ్యక్షులు శ్రీశైలం, సందీప్, మరియు మహేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పొగ మంచు.. డ్రైవర్లు జర భద్రం

**నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ సూచన**

**నవంబరు 21, ప్రభాత వార్త:** శీతాకాలంలో దట్టమైన పొగ మంచు కారణంగా రహదారిపై విజిబిలిటీ బాగా తగ్గి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, పొగ మంచులో ప్రయాణాలు చేసేటప్పుడు డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ వాహనదారులకు సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ తెల్లవారుజామున దట్టమైన పొగ మంచు కురిసే సమయంలో ప్రయాణం చేయడం శ్రేయస్కరం కాదన్నారు. వాహనాలను నిదానంగా నడపాలని, వేగంగా నడపడం అత్యంత ప్రమాదకరమన్నారు. కారు వంటి వాహనంలో హీటర్ ఆన్ చేసుకోవాలని, ఎల్లప్పుడూ అద్దాలు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. ముందు వెళ్తున్న వాహనానికి కనీస దూరాన్ని పాటిస్తూ ఆ వాహన సిగ్నల్ ను గమనిస్తూ వాహనాన్ని నడిపితే మంచిదన్నారు. పొగ మంచు అధికంగా కురిసే సమయంలో ఓవర్ టేక్ చేయడం, అత్యవసరంగా రోడ్డు పక్కన ఆగాల్సి వస్తే రోడ్డుకు దూరంగా ఆపి లైట్లను వేచి ఉంచాలని సూచించారు. మీ సురక్షిత ప్రయాణం మా బాధ్యత అన్నారు.



మాట్లాడుతున్న నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్

## యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై అవగాహన సదస్సు

**నందిగామ, ధారూరు, నవంబరు 21, ప్రభాత వార్త:** ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వర్ణకుమారి ఆదేశాల మేరకు ఎన్ సి డి విభాగం డాక్టర్ నిరోష ఆధ్వర్యంలో నిర్వహించామని పిహెచ్సి డాక్టర్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యాంటీబయాటిక్ మందుల ు కేవలం అర్హత పొందిన డాక్టర్ వ్రాసిన ప్రిస్కిప్షన్ ప్రకారం మాత్రమే వాడాలని, సొంత నిర్ణయాలతో మందుల ు వాడకూడదని అన్నారు. జలుబు దగ్గు జ్వరం ఇతర జబ్బులకు గురైనప్పుడు వ్యక్తి శరీరంలోని సూక్ష్మ క్రిములు బ్యాక్టీరియా, వైరస్ , శిలీంద్రాలు, ఇతర వ్యాధి నిరోధక పెరిగి జబ్బుగా ముదిరిపోతుందని దానివల్ల జబ్బు తీవ్రత పెరుగుతుందన్నారు. దీనిపై జిల్లా పరిధిలో గల అన్ని పీహెచ్సీలలో ఈ నెల 18 నుంచి 24 అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అలీ, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ జయరాం, సుప్రవైజర్ ఉమా, జంగయ్య , ఎమ్మెల్ హెచ్ పి, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

### బండోని గూడలో నూతన గృహప్రవేశ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**నందిగామ, నవంబరు 21, ప్రభాత వార్త:** నందిగామ మండలం బండోని గూడ గ్రామంలో శుక్రవారం మెగావత్ రవి నూతన గృహప్రవేశ పూజల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కుటుంబ యజమాని మెగావత్ రవిని శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ చైర్మన్ మామిళ్ల విఠల్ , బండోని గూడ మాజీ సర్పంచ్ జెట్ట కుమార్, బిఆర్ఎస్ నాయకులు సాములయ్య, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గృహప్రవేశ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి.

## నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్

**గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**షాబాద్, నవంబరు 21, ప్రభాత వార్త:** ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి పథకంలో పక్కా ఇల్లు నిర్మించి వారి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఆస్పల్లి గూడ గ్రామంలో చిలకల సువర్ణ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్లు విద్యుత్ ఉచితం, మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం వంటి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి, మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాహుల్, కృష్ణారెడ్డి, మహేష్, రమేష్, గౌరీ, సూర్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మధుసూదన్ రెడ్డి.

## రాజమౌళిపై కేశంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**కేశంపేట, నవంబరు 21, ప్రభాత వార్త:** హిందూ దేవుళ్ళపై గాని, దేవాలయాల పైన గాని ఎవరైనా అవాంఛనీయకర వ్యాఖ్యలు చేసిన వారిని ఎవరిని కూడా వదిలిపెట్టబోమని బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ముల్తంకర్ శివాజీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వారణాసి టైటిల్ లాంచ్ ఈవెంట్‌లో హనుమంతుడిపై అవమానకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై సినీ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళిపై శుక్రవారం కేశంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు శివాజీ అన్నారు. రాజమౌళి చేసిన వ్యాఖ్యలు హిందూ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు.హిందూ దేవతలను, అవమానించే ధోరణి సినీ రంగంలో ఈ మధ్యకాలంలో చాలా పెరిగిపోతుందన్నారు ఇది అసహ్యించదగిన విషయమని, భవిష్యత్తులో ఎవ్వరూ హిందూ దేవతలపై గాని, హిందూ దేవాలయాల పైన గాని ఎవరైనా వ్యాఖ్యానించడానికి ధైర్యం చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నిఅని డిమాండ్ చేశారు.సమాజంలో మతభావాలను రెచ్చగొట్టేలా వ్యవహరించడం చట్ట విరుద్ధమని, రాజమౌళిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె అంజయ్య.కంచుకోట నరసింహ.వేంకటేశ్వర్ జీ.కనుగుల మహేష్ .శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



డైరెక్టర్ రాజమౌళిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బిజెపి నేతలు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కేశంపేట, నవంబరు 21, ప్రభాత వార్త:** కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామానికి చెందిన వడ్ల శేఖర్ శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ద్వారా అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలును అందజేశారు. తమ కుటుంబ పరిస్థితిని తెలుసుకొని అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించిన జడ్పిటిసి విశాలాశ్రమ రెడ్డికి మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తుమ్మల గోపాల్, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొండి గౌరెల్లిలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**యాచారం, నవంబరు 21, ప్రభాత వార్త:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని యాచారం మండల మొండిగౌరెల్లి గ్రామంలో మత్స్యకారుల మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షులు తీగల దశరథ ముదిరాజ్ గారు ముదిరాజ్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తీగల దశరథ ముదిరాజ్ మాట్లాడుతూ ..మత్స్యకారుల చెరువులను పరిరక్షించాలని కోరడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర జనాభాలో 50 లక్షల మంది ముదిరాజ్ లు ఉన్న విద్య, ఉద్యోగ, రాజకీయంగా, ఆర్థికంగా,ఇప్పటికీ వెనుకబడి ఉన్నారని ముదిరాజుల సమస్యల పరిష్కారానికి అందరూ ఐకమత్యంగా ఉండి పోరాటం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మేకల యాదయ్య,ప్రధాన కార్యదర్శి తేరటి భరత్ కుమార్ ముదిరాజ్, యాచారం మండల నాయకులు మాదం జంగయ్య ముదిరాజ్ , గంగానమోని యాదగిరి , తదితర ముదిరాజ్ పెద్దలు కుల సభ్యులు పాల్గొన్నారు.



మొండి గౌరెల్లిలో మత్స్యకారుల గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

## జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన కేశంపేట విద్యార్థులు

**కేశంపేట, నవంబరు 21, ప్రభాత వార్త:** జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో 10 పాఠశాలల నుంచి 11 జట్లు పాల్గొన్నాయి.ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన అమీనా 10వ తరగతి , ఆదిత్య 9వ తరగతి, చరణ్య 8వ తరగతి మరియు ప్రైవేటు పాఠశాలకు చెందిన శ్రీ రామకృష్ణ విద్యాలయం చెందిన వై శీహరి 10 వ తరగతి, ఎల్ ఆదిత్య 9వ తరగతి, ఎస్ సాయితేజ 8వ తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు అనంతరం మండల విద్యాశాఖాధికారి టి చంద్రశేఖర , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి, పొలం తిరుపతి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




పాఠశాలలో వందేమాతరం గీతాన్ని అలపిస్తున్న దృశ్యం

## వందేమాతరం 150 వసంతాల మహోత్సవ వేడుకలు

**కేశంపేట, నవంబరు 21, ప్రభాత వార్త:** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే వందేమాతరం జాతీయ గీతం 150వ సంవత్సరం సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి వందేమాతరం 150వ మహోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్, పల్లె అంజయ్య కానం ఉదయ్ కుమార్ గౌడ్, మున్నూరు యుగేందర్,కంచుకోట నర్సింలు, కంచుకోట మహేష్, పల్లె అశోక్, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, కొక్కళ్ల కుమార్, వెంకటేశ్వర్ జీ,కనుగుల మహేష్, కానం సందీప్ గౌడ్,ఉడిత్యాల శ్రీశైలం మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, నవంబరు 21, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో డిసిడబ్ల్యు పనులు, తీగల కొంద చెట్లకొమ్మల తొలగింపు కారణంగా శనివారం పలు చోట్ల కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి ఘట్‌కేసర్ ఫీడర్ పరిధిలోని ఘట్‌కేసర్ పట్టణంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ ఉండదని, 11 కెవి యంనంపేట్ ఫీడర్ పరిధిలోని యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో ఉదయం 11:30 గంటల నుంచి 12 గంటల వరకు, 11 కెవి బొక్కోనిగూడ ఎజిఎల్ ఫీడర్ పరిధిలోని బొక్కోనిగూడ, ఎదులాబాద్ వ్యవసాయ పంపుసెట్లకు ఉదయం 11:30 గంటల నుంచి 12 గంటల వరకు, 11 కెవి అవుషాపూర్ ఫీడర్ పరిధిలోని అవుషాపూర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11 కెవి ఎన్ఎఫ్‌సీనగర్ ఫీడర్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో మధ్యాహ్నం 3:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.



పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

## భక్తి పారవశ్యంతో ముగిసిన కార్తీక మాసం

**కేశంపేట, నవంబరు 21, ప్రభాతవార్త :** భక్తి పరవశంతో కార్తీక మాసం చివరి రోజు కన్నుల పండుగ ముగిసింది. కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో శుక్రవారం భజన మండలి ఆధ్వర్యంలో కార్తీకమాసంలో చివరి రోజు వేకువ జామునే పన్నీటి స్నానాలను ఆచరించి భక్తిశ్రద్ధలతో గ్రామంలో చివరి రోజున పల్లకిసేవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లకిసేవను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగిస్తూ భక్తి పారవశంతో మునిగితేలారు. పల్లకి సేవను తిలకించేందుకు గ్రామంలోని చిన్నారులు,యువతి యువకులు భక్తి పారవశంతో మునిగితేలారు. గ్రామంలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## పరిహారం కాదు పరివర్తన రావాలి

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే "బక్కని నర్సింలు"

**షాద్‌నగర్, నవంబరు 21, ప్రభాతవార్త :** ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీతో పరుగులు పెడుతున్నా సమాజంలోని కుల, మత, ఆర్థిక అంతరాలు మాత్రం తొలగడం లేదు.. యువతీ యువకుల మధ్య చిగురిస్తున్న ప్రేమలకు ఇవి అడ్డుగోడగా నిలుస్తున్నాయి.. పరువు 'పేరుతో ప్రేమ వివాహాలను పెద్దలు అంగీకరించడం లేదు. అంతేగాక ప్రేమ 'పేరుతో కూతురిని దూరం చేశారని, సమాజంలో పరువు తీశారని తల్లిదండ్రులు కక్ష పెంచుకుంటున్నారు. ఫలితంగా పరువు హత్యలు చోటు చేసుకుంటుండటం ఆందోళన కలిగిస్తోందని సంఘటనలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం కాదు సమాజంలో పరివర్తన వచ్చే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలు ఉద్యమం చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు తెలిపారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బక్కని నర్సింలు మాట్లాడుతూ..తాజాగా ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లిలో జరిగిన ఓ దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్య సభ్య సమాజానికి సిగ్గుచేటుగా మారిందని పేర్కొన్నారు. కూతురు కులం తక్కువ వాడిని ప్రేమించిందని దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్‌ను చంపడమే కాకుండా అంతటితో పగ తీరక శవాన్ని కాల్చడం లాంటి దారుణమైన ఘటనను సభ్య సమాజం ఖండిస్తుందని అన్నారు.



బక్కని నర్సింలు మాజీ ఎమ్మెల్యే

**సాటి మనిషిని చంపే హక్కు లేదు..**

సమాజంలో నానాటికి పెరుగుతున్న కక్షకార్పణ్యాల కారణంగా సాటి మనుషులను తమ స్వార్థం కోసం చంపుతున్నారని ఇలా చంపే హక్కు సృష్టిలో ఎవరికీ లేదని బక్కని అన్నారు. చంపే అధికారం లేదని ప్రతి ఒక్కరికి సమాజంలో తెలిసేలా చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటన జరిగినప్పుడు ఓదార్పులు, పరిహారాలు ముఖ్యం కావని సమాజంలో సాటి మనుషుల మధ్య పరివర్తన కలిగే విధంగా చైతన్యం రావాల్సిన అవసరం ఎక్కువగా ఉందన్నారు. అత్యాచారాలు చేసి డబ్బులు ఇస్తే సరిపోతుందనడం అవివేకం అన్నారు.

**పరువు హత్యల పరిష్కారానికి..**

పరువు హత్యలను పరిష్కరించడానికి చట్టపరమైన రక్షణలు, సామాజిక అవగాహన మరియు సంస్కృతిలో మార్పు తీసుకురావడం అవసరం అని మాజీ ఎమ్మెల్యే బక్కని అన్నారు.

## విశ్వేశ్వర రెడ్డిని పరామర్శించిన బిజెపి నాయకులు

**షాద్‌నగర్, నవంబరు 21. ప్రభాతవార్త :** ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డిని హైదరాబాద్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. వారు భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకొని ప్రజాసేవలో ధరించాలని ఆకాంక్షించారు. వారితో పాటు బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, పసుల నర్సింహా యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, రంగన్న గౌడ్, కుమ్మరి మహేష్, కుమార్ గుప్త తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యం

-తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**ధారూరు, నవంబరు 21. ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం ధారూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో శాసనసభాపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాన మంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం సంక్షేమ పథకాల ఎ అమలు చేయడం జరిగిందని చెప్పారు. ఇందిరమ్మ ను ఆదర్శంగా తీసుకొని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాల ఎ అమలు చేస్తుందని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎ కూడా మహిళలు పేరు మీదనే మంజూరు చేస్తున్నామని రాష్ట్రంలో కోటి మహేంది మహిళల ఎ కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అందుకే అనేక పథకాలు మహిళలకు అందజేస్తున్నట్లు తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 2,987 సంఘాలలోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.



ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని ఆయన అన్నారు.గత ప్రభుత్వ అక్షరాల ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద వేయడం వలన నెలకు 6 వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నర్సింలు,సీఐ రఘురాం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్ వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు..**

రోడ్డు విస్తరణ ఎను ల ఎ వేగవంతంగా పూర్తి ఎలా చర్యలు తీసుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని మిర్జాగూడ సమీపంలో బస్సు టిప్పర్ ప్రమాదంలో గాయాలైన ధారూర్ మండల వాసులకు కెరెల్లి గ్రామానికి చెందిన బేగారి జయసుధ, కొండాపూర్ కుర్ద్ చెందిన యశ్వంత్ రెడ్డి, ధారూర్ కు చెందిన నాగలక్ష్మి,చెంగోల్ నందిని కి సభాపతి స్వయంగా వారి ఇండ్లకు వద్దకు వెళ్లి రూ.2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందజేశారు. వారికి మనోధైర్యంగా ఉండాలని సూచించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**కీసర, నవంబరు21,ప్రభాతవార్తః** ఫీడర్ నిర్వహణ కారణంగా (నేడు) శనివారం కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ మురళీ క్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

కీసర సబ్‌స్టేషన్ పరిధిలోని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కుందన్‌పల్లి,వర్ధనా పాఠశాల,వికలాంగుల కాలనీ,గోదుమకుంట,యాద్గార్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు చీర్యాల,టిపిఎస్ పుష్ప నగర్,లాంగ్ సర్వీసెస్,ఎస్ఎల్ఎన్ఎస్ ఎన్‌క్లేవ్,బాలాజీ ఎన్‌క్లేవ్,ఎంఎల్ఆర్ కాలనీ,గణేష్ టౌన్‌షిప్,ఎస్ఎస్ఆర్ బృందావన్,గాంధీ బొమ్మ,రామారావు ఏజీఎల్ సాయి కాలనీ,సాయినగర్,సుప్రబాత్ కళాశాల,ఎస్ఎల్ గ్రూప్ చీరానయల,ఈడెన్ గార్డెన్స్,కుందన్‌పల్లి చౌరస్తా,11 కెవి ఆర్‌టిసి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆర్‌టిసి కాలనీ,క్రిష్ణారెడ్డి నగర్,ఎల్మోట్ కాలనీ,శ్రీనివాస నగర్ కాలనీ,రిక్వెల్ ఫోర్డ్ స్కూల్,పిఎస్ఆర్ కాలనీ,మధుర నగర్,ఓయు కాలనీ,ప్రరుతి కాలనీ,హెవెన్‌డౌన్ కాలనీ,టిపిఎస్ పుష్ప,ప్రజయ్ సాయి గార్డెన్‌లలో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

# అత్వెల్లిలో గ్రామ దేవతల విగప్రా ప్రతిష్టోత్సవాలు

**మేడ్చల్, నవంబరు 21. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లిలో గల పురాతన పోచమ్మ ఆలయంలో శుక్రవారం విగ్రహాల ప్రతిష్టోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభమయ్యింది. గ్రామంలోని వెంకయ్యకాలనీలో గల పోచమ్మ ఆలయం శిథిలం కావడంతో గ్రామస్తులు పునరుద్ధరించి నూతన ఆలయాన్ని నిర్మించి ఆ ఆలయంలో పోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో మొదటి రోజు శుక్రవారం యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపనం, మాతృక, అంకురార్పణ, వివిద హోమాలు గణపతి హవనం, మూలమంత్ర హవనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు నందారెడ్డి, మల్లేష్ గౌడ్, కొండల్‌రెడ్డి, రాంచంద్రయ్య, ఈశ్వరయ్య, దశరథ, జహింద్‌రెడ్డి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



అత్వెల్లిలో అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపనోత్సవాల్లో నిర్వహిస్తున్న హోమాలు

# విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న విఆర్ఏ, జెఎసి సంఘం సభ్యులు

**వికారాబాద్, నవంబరు 21. ప్రభాతవార్త :** విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని విఆర్ఏ జెఎసి జిల్లా అధ్యక్షుడు పూజారి శ్రీకాంత్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సిఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విఆర్ఏ వారసులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విఆర్ఏ చనిపోయిన కుటుంబాలకు ప్రమాద బీమా ఇ న్సూరెన్స్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో ప్రభుత్వం విఆర్ఏలకు ఇచ్చిన హామీలు జీవోలు అమలు చేయాలని కోరారు. విఆర్ఏ వారసులకు, చనిపోయిన విఆర్ఏ కుటుంబాలకు ఉద్యోగాలు, ప్రమాద బీమా వెంటనే ఇవ్వాలని కోరారు.పెండింగ్లో ఉన్న డిఏ లు వెంటనే ఇవ్వాలని,ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, కోశాధికారి చంద్రయ్య,విఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి జనార్ధన్, ఉపాధ్యక్షులు మండల నాయకులు రాజు, సంగమేష్, శ్రీనివాస్, రమేష్ ,గోపాల్,నర్సింలు,అనంతయ్య, సంగమేష్, మోహన్, సూర్య నారాయణ, శ్రీనివాస్, హ ఎమంతు, అశోక్,శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ నినాదాలపై కేసుకొట్టివేత

### 18 ఏళ్ల తర్వాత తీర్పు

**షాద్‌నగర్, నవంబరు 21. ప్రభాతవార్త :** 2008 డిసెంబర్ 6 సంఘటన సందర్భంగా భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్" అని నినాదాలు చేసినందుకే బీజేపీ నాయకులపై ఆనాడు పోలీసులు పెట్టిన కేసు సరిగ్గా 18 ఏళ్ల తర్వాత కొట్టివేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కోర్టులో న్యాయ విచారణలో భాగంగా శుక్రవారం సంబంధిత న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుతో బిజెపి నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. షాద్ నగర్ కోర్టులో మొత్తం 16 మందిలో 14 మంది కోర్టుకు హాజరై, 18 ఏళ్లుగా తప్పుడు ఆరోపణలతో నడిపిన కేసుపై తమ నిర్దోషిత్వాన్ని ధైర్యంగా నిరూపించుకున్నారు. వారిలో స్థానిక బిజెపి నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పి. కృష్ణారెడ్డి, నందిగాం వెంకటేష్, అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్త, నరసింహ గౌడ్, బాల్వాన్తు రెడ్డి, వెంకటేష్ దివిటీ, రాఘవులు, వెంకటేష్ యాదవ్, కుమారు, శ్రీరామ్ యాదవ్, కొండల్ రెడ్డి, వీర ఆంజనేయులు రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ దీర్ఘ న్యాయ ప్రయాణంలో పరమపదించిన అనాటి మహిళా నాయకురాలు వనంఝాన్సీ, ఖాజాన్న గౌడ్ ని నాయకులు భావపూర్వకంగా స్మరించారు. కేసుకు సంబంధించిన న్యాయ ప్రక్రియలను అడ్వకేట్ మహేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మురళి నిబద్ధతతో పర్యవేక్షి ంచారు."మా గొంతులను నొక్కలేరు!" నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘాటైన వ్యాఖ్య జైశ్రీరామ్ నినాదంపై నమోదైన కేసుకు సంబంధించి కోర్టు కేసును అధికారికంగా కొట్టివేయడంతో, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ధృడంగా స్పందిస్తూ"దేశభక్తిపై పెట్టిన తప్పుడు కేసులు ప్రజల మనసుల్లోని జాతీయ భావాన్ని ఎప్పటికీ అణగదొక్కలేవనీ పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారవచ్చు కానీ భారత్ మాత పట్ల ఉన్న మా నిబద్ధతను ఎవరూ ఆపలేరు" అని పేర్కొన్నారు.



కేసు కొట్టి వేయడంతో న్యాయవాదులతో శ్రీ వర్ధన్ రెడ్డి





పూజల్లో పాల్గొన్న భక్తులు

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**షాద్‌నగర్, నవంబరు 21, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం చింతలపల్లి మాధవి రాజేందర్ రెడ్డి దంపతుల కుమార్తె శ్రావ్యరెడ్డి జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం ఈ కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమానికి శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరం కమిటీ సభ్యులు,మరియు శ్రీ శివమారుతీ మందిర అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు, మరియు సురేష్ స్వామి,జగదీష్ స్వామి,ఆవుల నర్సింహా రెడ్డి స్వామి,వేమ శేఖర్ రెడ్డి స్వామి,అందె మహేష్ స్వామి, కురుమిద్య శ్రీను స్వామి,సత్యం స్వామి,నవీన్ గౌడ్ స్వామి,గంతల సందీప్ స్వామి,జయంత్ రెడ్డి స్వామి,నటరాజ్ స్వామి,కార్తీక్ స్వామి,సంతోష్ స్వామి,శీర్మి శ్రీను,ఏడెల్లి శ్రీను,పెద్ద ఆదిరాల వీరా స్వామి,తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్‌పరీక్ష

షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్

**షాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి, విషయ పరిజ్ఞానం, జిజ్ఞాస పెంపొందించడంలో, జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష ఎంతో దోహదం చేస్తుందని షాబాద్ మండల విద్యాధికారి లక్ష ్మణ్ నాయక్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక విద్యార్థుల విజ్ఞాన విస్తరణలో కృషి చేస్తుందన్నారు. ఈ పరీక్ష విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష ్యమని చెప్పారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 501 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. అందులో జెడ్ పి హెచ్ స్ సర్దార్ నగర్, జెడ్ పి హెచ్ స్ షాబాద్ (బాలుర), జెడ్పిహెచ్ఎస్ షాబాద్ (బాలికల), షాబాద్ ఆదర్శ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల (కేరెల్లి), నవజీవన్ ఉన్నత పాఠశాల (షాబాద్) లకు చెందిన విద్యార్థులు మండల స్థాయి పరీక్షల్లో గెలుపొందినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కవిత, కార్యక్రమ నిర్వాహక ఉపాధ్యాయులు శేఖర్ గౌడ్, జగదీష్, బస్వరాజ్, రామచందర్, కృష్ణవేణి, వెంకటేష్, సంధ్యారాణి, లక్ష ్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహానీయుల జీవిత చరిత్రలు చదవాలి

..అందరిలో జ్ఞాన విస్తరణకు దోహద పడుతోంది
..మేడ్చల్ జిల్లా పరిషత్ సిఇఓ జి.కాంతమ్మ
..పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 21. ప్రభాతవార్త :** గ్రంధాలయాలు విజ్ఞానానికి ప్రధాన కేంద్రాలు అని, మహానీయుల జీవిత చరిత్రలు, చదవటం వల్ల ప్రతి ఒక్కరిలో జ్ఞాన విస్తరణకు దోహదం చేస్తుందని, గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా పరిషత్ సిఇఓ జి.కాంతమ్మ సూచించారు. శుక్రవారం మేడ్చల్‌లో జిల్లా గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సమావేశం జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగ జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిన వారికి బహుమతులను ప్రశంసపత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగ జిల్లా పరిషత్ సిఇఓ జి.కాంతమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు గ్రంధాలయ పుస్తకాలు చదవటం ద్వారా కొత్త పదాలు నేర్చుకుని మరింత జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. నిరంతరం అభ్యాసం చేయటం వల్ల భవిషత్‌ను నిర్మించే శక్తిని అందజేస్తుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అనేక దేశాల గ్రంధాలయాలను సందర్శించి రాజ్యాంగాలపై లోతైన అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని రూపొందించారని, మహానీయుల జీవిత చరిత్రలు చదవాలని విద్యార్థులకు, యువతీ,యువకులకు ఆమె సూచించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంధాలయాలలో ఉన్న జ్ఞాన సంపదను (పుస్తకాలను) ప్రతి ఒక్కరు చదివి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు వెళ్లకుండ విజ్ఞాన సంపాదనలో నిమగ్నం కావాలని ఆయన సూచించారు. గ్రంధాలయాలలోని జ్ఞానంను దొంగలు కూడ దొంగిలించలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ సెక్రటరీ సురేశ్‌బాబు, ఎం.నాగవేణి, బి.రాఘవేంద్ర, మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి, తెలుగు లెక్చరర్ డాక్టర్ సుదర్శనరావు, పాఠశాలల నుంచి పద్మ, మోక్షద ,పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసపత్రాలను అందజేస్తున్న జిల్లా పరిషత్ సిఇఓ జి.కాంతమ్మ, జిల్లా గ్రంధాయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్న సెక్రటరీ సురేశ్‌బాబు,తదితరుల దృశ్యం



విద్యార్థులకు వివిధ అంశాలపై జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసపత్రాలు అందజేసిన దృశ్యం

# హరేకృష్ణ అల్పాహార సేవలు భేష్

..ప్రతి రోజు విద్యార్దులకు అల్పాహారం
...అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం పంపిణీ ఏర్పాట్లు
..ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్దుల సంఖ్య

**కొడంగల్,నవంబరు 21. ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్దులకు హరేక్రిష్ణ మూమెంట్ చిరిటబుల్ ఫౌండేషన్ వారి అధ్వర్యంలో ప్రతిరోజు పౌష్టిక అల్పాహారం అందిస్తు వారి ఆకలిని తీరుస్తుండడంతో హరేక్రిష్ణ అల్పాహార సేవలను విద్యార్దుల తల్లిదండ్రులు కొనియాడుతున్నారు.ఉదయం వేళల్లో పాఠశాల సమయానికి టిఫిన్ లేకపోవడంతో ఆర్దాకలితోనే పాఠశాలకు వెళ్తుండేవారని,అలాంటిది హరేక్రిష్ణ మూవ్‌మెంట్ వారు అల్పాహారం అందిస్తుండడంతో తమ పిల్లలు ఎంతో హుషారుగా క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్తున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యమంత్రి చొరవతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్దులకు కొడంగల్ నియోజకవర్గంలోని ఎనుమిది మండలాలకు ఉచిత అల్పాహారం అందించేందుకు హరేక్రిష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ వారు అందిస్తున్న అల్పాహారం పంపిణీ కార్యక్రమం సత్ఫలితాన్నించింది .నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్ ,దౌల్తాబాద్,దుద్యాల, కోస్గి,మద్దూర్,గుండుమాల్,కొత్తపల్లి తదితర మండలాల్లోని 306 ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులకు ఉచితంగా నాణ్యమైన పోషకాలతో కూడిన రుచికరమైన అల్పాహారాన్ని హరేక్రిష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ పంపిణీ చేస్తుంది.2024 డిసెంబర్ 7వ తేది నుంచి ప్రారంభమైన అల్పాహారం పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా ముందుకు కొనసాగుతుంది.

కొడంగల్ పట్టణంలోని హరేక్రిష్ణ ట్రస్ట్ అత్యాధునిక వసతులతో కూడిన వంటశాలను నిర్మించారు .సిగరేణి సంస్థ,వయాట్రిస్ సంస్థలు హరేక్రిష్ణ మూమెంట్ ట్రస్ట్ వారికి సిఎస్ఆర్ ఫండ్ ద్వారా అందించడంతో సీఎం ప్రత్యేక దృష్టి సారించి కొడంగల్‌లో సెంట్రలైజేడ్ కిచెన్ ఏర్పాటు చేశారు.విద్యార్దులకు వారంలో ఆరు రకాలుగా సెట్ దోశ,ఇడ్లీ సాంబార్,మైసూర్ బోండా,పొంగలి ,ఉప్మా,మిల్లెట్ ఇడ్లీ,పూరి ఆలుకుర్మా లాంటి అల్పాహారాన్ని హాట్ బాక్స్‌లలో స్కూళ్ళ వారిగా సిద్దం చేసి ఉదయం 9గంటలలోపే వాహనాల ద్వారా సరఫరా చేస్తారు.గత సంవత్సరం 22,785 వరకు విద్యార్దులకు పంపిణీ చేయగా ఈ విద్యా సంవత్సరం నుండి 25,218 మంది విద్యార్దుల వరకు అల్పాహారాన్ని అందిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.



అల్పాహారాన్ని భోజనం చేస్తున్న విద్యార్దులు

ఫౌండేషన్ డీఎం క్రిష్ణ చైతన్య






అల్పాహారం అందించినప్పుటి నుంచి విద్యార్దుల హాజరు శాతం పెరిగిందని,ప్రార్దన సమయానికి ముందే అందరూ విద్యార్దులు చేరుకుంటున్నారని ఎంఈఓలు,ఉపాద్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.హరేక్రిష్ణ మూమెంట్ వారు పంపిణీ చేస్తున్న అల్పాహార పంనిణీ కార్యక్రమంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నారు.

**త్వరలోనే అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం పంపిణీ :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్దులకు అందిస్తున్న అల్పాహారం తరహాలోనే అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా విద్యార్దులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా కొడంగల్ సమీపంలోని ఎన్కెపల్లి రోడ్డులో రెండు ఎకరాల స్దలాన్ని లీజుకు తీసుకొని బహుబలి కిచెన్ షెడ్‌ను అత్యంత అధునాత హంగులతో నిర్మించేందుకు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు.అందులో భాగంగా ఈనెల 24న సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో అక్షయపాత్ర ఫౌండేషన్ నిర్మాణానికి శంకుస్దాపనకు హాజరరుకానున్నారు.

సీఎంతో పాటు మంత్రులు పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం.అక్షయపాత్ర నిర్మాణం పూర్తియయితే వచ్చే ఏడాది మార్చి నుండి విద్యార్దులకు హధ్యాహ్న భోజనం పంపిణీ చేయనున్నారు.

**పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తున్నాం : ఫౌండేషన్ డీఎం కృష్ణచైతన్య**

సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో గత సంవత్సరం డిసెంబర్ నుండి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులకు పోషక విలువలు,నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని 19 వాహనాల ద్వారా సరఫరా చేస్తున్నాం.

గత సంవత్సరం విద్యార్దుల సంఖ్య 22,785 ఉంటే ఈ సంవత్సరం 25,218 వరకు పెరిగింది,ఉపాద్యాయులు,విద్యార్దులు వారి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వస్తుంది,విద్యార్దులకు ఈ సంవత్సరం సెట్ దోశ పంపిణీ మొదలుపెట్టాం,అన్ని రకాల అల్పాహారాలను విద్యార్దులు ఇష్టంగా తింటున్నారు.

## వికారాబాద్ జిల్లా ఎస్పీగా స్నేహ మెహ్రా

నారాయణరెడ్డి బదిలీ

**వికారాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి బదిలీ అయినట్లు ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఈ బదిలీ జరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. జిల్లా ఎస్పీ నారా యణరెడ్డిని రాచకొండలోని మహేశ్వరం జోన్ డిప్యూటీ కమీషనర్‌గా బదిలీ కాగా, హైదరాబాద్ సౌత్ జోన్‌లో విధులు నిర్వహిస్తున్న స్నేహ మెహ్రా ను వికారాబాద్ జిల్లా ఎస్పీగా బదిలీ అయినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. త్వరలోనే నూతన జిల్లా ఎస్పీగా స్నేహ మెహ్రా బాద్యతలు స్వీకరించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

